TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 14 సోమవారం, సెప్టెంబర్, 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 129 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ మంజీరా
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ మంజీరా
మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.
98496 38320

హార్ముజ్ జలసంధి వద్ద ఇరాన్ నౌకపై దాడి..
ఒకరు మృతి.. ముగ్గురికి గాయాలు



తెలంగాణ మంజీరా, సెప్టెంబరు13

అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణ ఇంకా కొనసాగుతూనే ఉంది. రెండు దేశాలు పరస్పరం దాడులు చేసుకుంటూనే ఉన్నాయి. తాజాగా హార్ముజ్ జలసంధి వద్ద ఇరాన్ వాణిజ్య నౌకపై దాడి జరిగింది. ఈ ఘటనలో ఒకరు మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటన జలసంధి పరిధిలోని క్వెష్మ్ ఐలాండ్ సమీపంలో ఆదివారం జరిగింది. క్వెష్మ్, హెంగామ్ ఐలాండ్ తీరంలో ఉదయం ఐదు గంటల సమయంలో ఈ దాడి జరిగిందని ఇరాన్ మీడియా వెల్లడించింది.బ్రిటన్‌కు చెందిన యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ కూడా ఈ విషయాన్ని నిర్ధరించింది. ఇరాన్ వాణిజ్య నౌకపై ఒక వస్తువుతో దాడి జరిగిందని ఈ సంస్థ తెలిపింది. అయితే, పూర్తి వివరాల్ని వెల్లడించలేదు. అమెరికా సైన్యం కూడా ఈ దాడిపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఇరాన్ వాణిజ్య నౌకల్ని లక్ష్యంగా చేసుకుని ఇటీవల అమెరికా దాడులు నిర్వహిస్తోంది. హార్ముజ్ జలసంధిని అధీనంలో ఉంచుకోవడం, ఇరాన్ పోర్టుల్ని అడ్డుకోవడం వంటి చర్యల్లో భాగంగా ఇరాన్ ఈ పని చేస్తోంది. శనివారం రాత్రి హార్ముజ్ జలసంధిలోని క్వెష్మ్ ఐలాండ్‌లో అనేక దాడులు, పేలుళ్లు జరిగినట్లు సమాచారం. దీంతో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తత ఇంకా కొనసాగుతూనే ఉంది.మరోవైపు హార్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచే అంశంపై ఒమన్‌లో గల్ఫ్ దేశాలతో ఇరాన్ చర్చలు జరుపుతోంది. ఈ జలసంధి నుంచే ప్రపంచంలో అత్యధిక వాణిజ్య నౌకలు రవాణా అవుతుంటాయి. అందువల్ల అంతర్జాతీయ చమురు రవాణాకు కూడా ఈ జలసంధి మార్గం కీలకం. ఈ జలసంధిపై అన్ని హక్కులు తమకే ఉన్నాయని ఇరాన్ చెబుతోంది.

మెగా డీఎస్సీ: కూటమి ప్రభుత్వంపై
జగన్ మరోసారి ఫైర్

డీఎస్సీ పోస్టింగ్‌లో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ అధినేత జగన్ ఆరోపణలు

65 మార్కుల నుంచి 77 మార్కులకు మారిన వైనంపై సందేహాలు

అర్హత లేని టెట్ పేపర్‌తో ఉద్యోగం ఇచ్చారని విమర్శ

ఈ స్కాంపై చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్

తెలంగాణ మంజీరా, సెప్టెంబరు13

టీడీపీ ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ స్కాం జరిగిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై ఆయన సోషల్ మీడియా వేదికగా మరోసారి ధ్వజమెత్తారు. ఓ అభ్యర్థి విషయంలో జరిగింది సరైన, పారదర్శక విధానమేనా? అని ముఖ్యమంత్రి చంద్రబాబును నిలదీశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు.జగన్ తన పోస్టులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఒక అభ్యర్థికి 65 టెట్ మార్కులతో, ఏడు దశల వెరిఫికేషన్ తర్వాత ఉద్యోగం కేటాయించారు. అయితే, ఆ తర్వాత అదే అభ్యర్థి అనర్హుడని డీఈవో నిర్ధారించారని తెలిపారు. అలాంటప్పుడు ఆ ఏడు దశల వెరిఫికేషన్‌లో ఏం జరిగిందని ప్రశ్నించారు. తనకు ఉద్యోగం ఎలా వచ్చిందో తెలియదని అభ్యర్థే చెప్పిన విషయాన్ని కూడా జగన్ ప్రస్తావించారు.విమర్శలు వెల్లువెత్తిన తర్వాత, ఆ అభ్యర్థికి 2018 టెట్‌లో 77 మార్కులు వచ్చాయని అధికారులు చెప్పడంపై జగన్ సందేహాలు లేవనెత్తారు. ఆ మార్కులు ముందే ఉంటే, డీఈవో ఎందుకు అనర్హుడని ప్రకటించారని ప్రశ్నించారు. అంతేకాకుండా, ఆ 77 మార్కులు ఎస్‌జీటీ పోస్టుకు అవసరమైన పేపర్-×-ూకు బదులుగా, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పేపర్-××-దీలో వచ్చాయని, అయినా ఎలా అర్హత కల్పించారని నిలదీశారు.2018 టెట్ స్కోర్‌తోనే ఉద్యోగానికి అర్హత ఉంటే, ఆ అభ్యర్థి 2025లో మళ్లీ టెట్ ఎందుకు రాశారని జగన్ ప్రశ్నించారు. ఇన్ని మలుపుల తర్వాత ఈ నియామక ప్రక్రియను పారదర్శకంగా జరిగిందని చెప్పగలరా? అని అన్నారు. ఇది డీఎస్సీ స్కామ్‌ను ప్రోత్సహించడం కాదా? అని ప్రశ్నిస్తూ, దీనికి చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని జగన్ డిమాండ్ చేశారు.

బ్రిక్స్ కూటమి మాత్రమే కాదు..
పరిష్కారాల వ్యవస్థ

ఢిల్లీ:తెలంగాణ మంజీరా, సెప్టెంబరు13

బ్రిక్స్ ఒక కూటమి మాత్రమే కాదని, పరిష్కారాల వ్యవస్థ అని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఢిల్లీలో ఆదివారం బ్రిక్స్ కూటమి చివరి రోజు సదస్సులో ఆయన మాట్లాడారు. కూటమిలో పాల్గొన్న బ్రిక్స్ దేశాల నేతలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి దార్శనికత, భవిష్యత్ సహకారానికి ఢిల్లీ డిక్లరేషన్ స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. సదస్సులో తీసుకున్న నిర్ణయాలను నిర్ణీత కాలపరిమితిలో కార్యాచరణగా మార్చుతామని అన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. తాము తీసుకున్న నిర్ణయాలు పత్రాలకు మాత్రమే పరిమితం కావన్నారు. వాస్తవ జీవితంలో ప్రభావం చూపేలా పనిచేస్తామని మోదీ హామీ ఇచ్చారు.మరోవైపు బ్రిక్స్ దేశాల అధినేతలతో మోదీ వరుసగా భేటీ అవుతూ బిజీగా గడపనున్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, పరస్పర సహకారం వంటి అంశాలపై నేతలు చర్చించనున్నారు. కజకస్తాన్ అధ్యక్షుడు కాసిం జోమ్రాట్ తొకయెవ్, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్.మార్కోస్, సౌతాఫ్రికా ప్రెసిడెంట్ సిరిల్ రమఫోసా, నైజీరియా ఉపాధ్యక్షుడు ఖాసిం షెట్టిమాతో మోదీ భేటీ కానున్నారు. కాగా.. ద్వైపాక్షిక చర్చలన్నీ భారత మండపంలో జరగనున్నాయి.

మలేషియా పీఎంతో రాహుల్, ప్రియాంక బ్రేక్ ఫాస్ట్ భేటీ

ఢిల్లీ, తెలంగాణ మంజీరా, సెప్టెంబరు13

18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేదికగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ (ఆదివారం) ఉదయం ఢిల్లీలోని ఒక హోటల్‌లో మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఇచ్చిన ప్రత్యేక అల్పాహార విందులో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పాల్గొన్నారు.ఈ భేటీ సందర్భంగా భారత్-మలేషియా సంబంధాలు, ఇరు దేశాల మధ్య దౌత్య బంధాలు, అంతర్జాతీయ/ప్రాంతీయ పరిణామాలపై నేతలు సుదీర్ఘంగా చర్చించారు. భేటీ అనంతరం మలేషియా ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎ' వేదికగా స్పందిస్తూ రాహుల్ గాంధీని తన 'మంచి మిత్రుడు' అని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిస్థితులపై ఒకరి అభిప్రాయాలను మరొకరు పంచుకోవడానికి ఈ సమావేశం చక్కని వేదికైందని తెలిపారు.ఈ సమావేశానికి ఒక రోజు ముందే (శనివారం), ప్రధాని నరేంద్ర మోదీతో కూడా మలేషియా ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఆ భేటీలో సెమీకండక్టర్లు, రక్షణ, వర్తకం, మౌలిక వసతులు, ఎనర్జీ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై ఒప్పందాలు కుదిరాయి.

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పరిస్థితిని చూసి..
బ్రిక్స్ ప్రసంగాన్ని ఆపిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: తెలంగాణ మంజీరా, సెప్టెంబరు13

దేశ రాజధాని ఢిల్లీలో శనివారం నిర్వహించిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు. అయితే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పరిస్థితిని గమనించిన మోదీ కొంత ఆందోళన చెందారు. తన ప్రసంగాన్ని అకస్మాత్తుగా నిలిపివేశారు. 'అంతా బాగానే ఉన్నదా?' అని జిన్‌పింగ్ అనువాదకుడిని మోదీ అడిగారు. (దీ=×జూ ాబఎఎ్థ) వెంటనే ఎలాంటి స్పందన రాకపోవడంతో అదే ప్రశ్నను పునరావృతం చేశారు. అంతా సవ్యంగానే ఉందని సూచిస్తూ జిన్‌పింగ్ తల ఊపారు. దీంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని తిరిగి ప్రారంభించారు. అయితే ఈ సంఘటన వెనుక కారణం ఏమిటన్నది స్పష్టంగా తెలియలేదు. ఈ అంతరాయం కొన్ని క్షణాలే కొనసాగినప్పటికీ బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న అందరి దృష్టిని ఇది ఆకర్షించింది.కాగా, ఏడేళ్ల తర్వాత తొలిసారి భారత్‌ను సందర్శించిన చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు అనంతరం ప్రధాని మోదీ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి హాజరుకాలేదు. సుదీర్ఘ ప్రయాణం, బిజీ షెడ్యూల్ కారణంగా చైనా అధ్యక్షుడు అలసిపోవడం వల్ల విందుకు గైర్హాజరైనట్లు తెలుస్తున్నది. అబుదాబి యువరాజు షేక్ ఖలీద్ బిన్ మొహమ్మద్ కూడా ఈ విందులో పాల్గొనలేదు.

బ్రిక్స్ సదస్సులో జిన్‌పింగ్ ప్రసంగం..
ఐదు అంశాలపై దృష్టి పెట్టాలని సూచన

తెలంగాణ మంజీరా, సెప్టెంబరు13

బ్రిక్స్ సదస్సు రెండో రోజైన ఆదివారం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రసంగించారు. గ్లోబల్ సౌత్ దేశాల మధ్య సంబంధాలు బలపడాలని ఆకాంక్షించారు. ఇదే సమయంలో ఐదు కీలక సూత్రాలపై దృష్టిపెట్టాలని ప్రతిపాదించారు. ఢిల్లీ, భారత్ మండపంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిన్‌పింగ్ మాట్లాడారు. గ్లోబల్ సౌత్ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఏఐ ఓపెన్ సోర్స్ కమ్యూనిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.ఈ విషయంలో చైనానే బాధ్యత తీసుకుంటుందన్నారు. తమ చర్య ద్వారా ఆయా దేశాల మధ్య ఏఐ అభివృద్ధి, బహుభాషా మోడళ్లకు చెందిన అప్లికేషన్లు ఏర్పాటు చేయడం, ఏఐ సెమినార్లు, శిక్షణ వంటివి నిర్వహిస్తామన్నారు. రెండోది బ్రిక్స్ దేశాల మధ్య స్పెషల్ ఎకనామిక్ జోన్ భాగస్వామ్యం అవసరం అన్నారు. దీని ద్వారా ఆయా దేశాల మధ్య పెట్టుబడులు, వ్యాపరం విషయంలో సహకారం పెరుగుతుందన్నారు. బ్రిక్స్ ఇంటెలిజెంట్ పోర్టల్ ఏర్పాటు చేసుకోవాలని, సహకారానికి పాలసీ రూపొందించాలని సూచించారు.అలాగే, బ్రిక్స్ దేశాల మధ్య డిజిటల్ ఎకో సిస్టమ్ కోసం క్లౌడ్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేయాలని సూచించారు. దీని ద్వారా డిజిటల్ ఎకానమీకి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. డిజిటల్ స్కిల్స్‌లో శిక్షణ, సాంకేతిక మార్పిడి వంటివి జరగాలన్నారు. కాలానికి అనుగుణంగా స్మార్ట్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని, ఇందుకోసం తగిన ప్రమాణాలు, నిబంధనలు రూపొందించాల్సిన అవసరం ఉందని వివరించారు. తయారీ రంగంలో ఇంటెలిజెన్స్‌ను ప్రవేశపెట్టాల్సిన అవసరాన్ని ఆయన సూచించారు.చివరగా సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో బ్రిక్స్ దేశాలు సంయుక్తంగా అభివృద్ధికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ఈ రంగంలో ఇన్నవేషన్‌కు చైనా బ్రిక్స్ యూత్ ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తుందని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మార్కెట్‌కు అనుగుణంగా బ్రిక్స్ దేశాలు పరస్పరం సహకరించుకోవాలని ప్రతిపాదించారు.

తెలంగాణలో లోక్ అదాలత్ సక్సెస్..

సైబర్ బాధితులకు రూ.42 కోట్ల వాపసు

తెలంగాణలో మూడో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం
మొత్తం 1.51 లక్షలకు పైగా క్రిమినల్ కేసులు పరిష్కారం
3,896 సైబర్ ఫ్రాడ్ కేసుల సెటిల్‌మెంట్.. బాధితులకు రూ.42.29 కోట్ల వాపసు
కేసుల పరిష్కారంలో హైదరాబాద్, ఖమ్మం, గద్వాల యూనిట్లు టాప్
న్యాయవ్యవస్థ, పోలీసుల సమన్వయంతో కేసుల భారం తగ్గింపు

తెలంగాణ మంజీరా, సెప్టెంబరు13

తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన మూడో జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో 3,896 సైబర్ మోసాల కేసులతో సహా మొత్తం 1.51 లక్షలకు పైగా రాజీపడదగిన (కాంపౌండబుల్) క్రిమినల్ కేసులను పరిష్కరించినట్లు తెలంగాణ పోలీస్ శాఖ ఆదివారం వెల్లడించింది. ఈ సెటిల్‌మెంట్ల ద్వారా సైబర్ నేరాల బాధితులకు ఏకంగా రూ.42.29 కోట్లు తిరిగి అందజేయడం గమనార్హం.రాష్ట్రవ్యాప్తంగా కోర్టులలో కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, కక్షిదారుల సమయం, డబ్బు ఆదా చేసే లక్ష్యంతో ఈ లోక్ అదాలత్ నిర్వహించారు. ఇరు పక్షాల మధ్య రాజీ, పరస్పర అంగీకారం ద్వారా వివిధ రకాల కేసులను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. ఈ అవకాశాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు ప్రోత్సహించారు. ఇందుకోసం పరిష్కారానికి అర్హత ఉన్న కేసులను గుర్తించి, ఇరువర్గాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు.డీజీపీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, సెప్టెంబర్ 3న ప్రారంభమైన కేసుల పరిష్కార ప్రక్రియ సెప్టెంబర్ 12న ముగిసింది. ఈ సమయంలో మొత్తం 1,51,164 కేసులు పరిష్కారమయ్యాయి. వీటిలో 21,843 ఎఫ్ఐఆర్ కేసులు, 1,404 విపత్తు నిర్వహణ కేసులు, 61,052 పెట్టీ కేసులు, 62,969 మోటార్ వాహన చట్టం కేసులు ఉన్నాయి. ప్రత్యేకించి, 3,896 సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం ద్వారా బాధితులకు రూ.42.29 కోట్ల మొత్తాన్ని తిరిగి చెల్లించారు.కేసుల పరిష్కారంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన పోలీస్ యూనిట్లలో హైదరాబాద్ (15,944 కేసులు), ఖమ్మం (10,955 కేసులు), గద్వాల (8,469 కేసులు), వరంగల్ (8,404 కేసులు), మల్కాజ్‌గిరి (8,109 కేసులు) ముందున్నాయి.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (౧+ూూూ), జిల్లా జడ్జిలు, మేజిస్ట్రేట్లు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు (ఋూూూ), పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీల సమష్టి కృషితో ఇంత పెద్ద సంఖ్యలో కేసు లను పరిష్కరించడం సాధ్యమైందని డీజీపీ తెలిపారు.

నాగాలాండ్‌లో విషాదం..

కల్తీ మద్యం సేవించి తొమ్మిది మంది మృతి

గువహటి, తెలంగాణ మంజీరా, సెప్టెంబరు13

రాష్ట్రంలో కల్తీ మద్యం తాగి తొమ్మిది మంది మరణించారని నాగాలాండ్ డీజీపీ రుపిన్ శర్మ వెల్లడించారు. వీరంతా టుయెన్‌సాంగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. కల్తీ మద్యం తాగి వీరంతా మరణించినట్లు నివేదిక అందడంతో రాష్ట్రవ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రకటించినట్లు చెప్పారు. దీనిపై విచారణ జరుగుతోందన్నారు. మూన్, మోకోక్‌చుంగ్, టుయెన్‌సాంగ్, లాంగ్‌లెంగ్, కిఫైర్, షమాటోర్, నోక్లాక్ జిల్లాలోని ప్రజలెవరూ మద్యం సేవించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ పరిస్థితిపై స్పష్టత వచ్చే వరకు రాష్ట్రంలో ఇతర జిల్లాల్లోని ప్రజలు కూడా మద్యానికి దూరంగా ఉండాలని డీజీపీ రూపిన్ శర్మ కోరారు.అపరిచితులు లేదా అనధికారికంగా విక్రయించే మద్యాన్ని సేవించవద్దని ప్రజలను ఆయన హెచ్చరించారు. ఈ కల్తీ మద్యం ఎక్కడి నుంచి సరఫరా అయిందో గుర్తించేందుకు.. అందుకు కారణమైన వారిని పట్టుకునేందుకు పోలీసులు ఇప్పటికే దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు. నాగాలాండ్‌లో 1989 టోటల్ లిక్కర్ ప్రొహిబిషన్ యాక్ట్ అమల్లో ఉంది. అయినా అక్రమ మద్యం మార్కెట్లతోపాటు కల్తీ మద్యం వ్యాపారం జోరుగా సాగడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది.అస్సాంతో నాగాలాండ్‌కు ఉన్న సరిహద్దు ద్వారా అక్రమ మద్యం సరఫరా వెల్లువెత్తుతోంది. దాంతో నాగాలాండ్‌లోని సరిహద్దు పట్టణాల్లో మాఫియా ముఠాలు అక్రమ, కల్తీ మద్యం స్థావరాలు భారీగా ఏర్పాటు చేసుకున్నాయి. అవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. దీని వల్ల ఏటా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతుంది. అలాగే పర్యాటక, హోటల్, ఆతిథ్య రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది. మరో వైపు అక్రమ రవాణా వల్ల మద్యం ధరలు ఆకాశాన్నంటాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని యువత డ్రగ్స్ వైపు మళ్లుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

'బ్రిక్స్' ప్రత్యేక విందుపై రాహుల్ చురకలు..

సోషల్ మీడియాలో వైరల్

తెలంగాణ మంజీరా, సెప్టెంబరు13

ఢిల్లీలో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఏర్పాటుచేసిన విందు కార్యక్రమం రాజకీయ చర్చకు తెరలేపింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆతిథ్యమిచ్చిన ఈ విందులో పూర్తిగా శాకాహారమే వడ్డించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. దేశంలో పెద్ద సంఖ్యలో ప్రజలు మాంసాహారం తీసుకుంటారని ప్రస్తావిస్తూ.. భారతీయ నాన్‌వెజిటేరియన్ వంటకాలకూ అంతర్జాతీయ వేదికపై చోటు ఉండాల్సిందని సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆయన అభిప్రాయపడ్డారు. '80 శాతం మంది భారతీయులు మాంసాహారులు. భారతీయ నాన్‌వెజ్ వంటకాలు రుచిగా ఉంటాయి. అలాగే నా సోదరి చోలే భటూరే కూడా' అని తన వ్యాఖ్యకు సరదా టచ్ ఇస్తూ చోలే భటూరేను ప్రస్తావించారు రాహుల్. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.కాగా.. బ్రిక్స్ సదస్సు సందర్భంగా శనివారం రాత్రి ఢిల్లీలోని భారత్ మండపంలో ప్రధాని మోదీ విదేశీ నేతలు, ప్రతినిధుల కోసం గాలా డిన్నర్ ఏర్పాటు చేశారు. ఇందులో భారతీయ ప్రాంతీయ వంటకాల వైవిధ్యాన్ని పరిచయం చేసేలా ప్రత్యేక శాకాహార మెనూను రూపొందించారు. మొదటి వంటకాలుగా ఖాండ్వీ మిల్లే-ఫెయ్, ఖుంబ్ గలౌటీ వంటివి అందించారు. సంప్రదాయ భారతీయ వంటకాలకు ఆధునిక రూపునిచ్చి అంతర్జాతీయ అతిథులకు అందించడం ఈ మెనూ ప్రత్యేకతగా నిలిచింది.

ఆర్టీసీ బస్సులో సీట్ల కోసం మహిళల కొట్లాట

పరిగి-హైదరాబాద్ బస్సులో సీట్ల కోసం మహిళల తీవ్ర ఘర్షణ
సోషల్ మీడియాలో వైరల్ అయిన కొట్లాట వీడియో
ఈ ఘటనపై ఇంకా స్పందించని టీజీఎస్ఆర్టీసీ, పోలీసులు

తెలంగాణ మంజీరా, సెప్టెంబరు13

మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం మరోసారి చర్చనీయాంశంగా మారింది. పరిగి నుంచి హైదరాబాద్ వెళుతున్న టీజీఎస్ఆర్టీసీ బస్సులో సీట్ల కోసం కొందరు మహిళలు తీవ్రంగా కొట్టుకున్నారు. ఒకరి జుట్టు మరొకరు పట్టుకుని, పిడిగుద్దులతో విరుచుకుపడ్డారు. ఆదివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ఉచిత ప్రయాణ పథకం వల్ల బస్సుల్లో పెరిగిన రద్దీ, తలెత్తుతున్న వివాదాలపై మళ్లీ చర్చ మొదలైంది.వివరాల్లోకి వెళితే, వికారాబాద్ జిల్లా పరిగి నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న బస్సులో ఈ గొడవ జరిగింది. వినాయక చవితి పండుగ నేపథ్యంలో బస్సు ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో సీటు విషయంలో నలుగురు మహిళల మధ్య వాగ్వాదం మొదలై, అది తీవ్ర ఘర్షణకు దారితీసింది. తోటి ప్రయాణికులు వారిని విడదీసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఈ గొడవతో ఇబ్బందిపడిన కొందరు ప్రయాణికులు బస్సు దిగి వెళ్లిపోయినట్లు సమాచారం.తెలంగాణలో 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకంతో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. అయితే, పెరిగిన రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో తరచూ ఇలాంటి గొడవలు జరుగుతున్నాయని కొందరు ఆరోపిస్తున్నారు. ఒక మంచి పథకాన్ని ఇలాంటి ఘటనలతో అపహాస్యం చేస్తున్నారని సోషల్ మీడియాలో పలువురు కామెంట్లు పెడుతున్నారు.

టిమ్స్‌లో రాష్ట్రస్థాయి మల్టీ స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్ ప్రారంభం..

హైదరాబాద్:తెలంగాణ మంజీరా, సెప్టెంబరు13

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (౧×మీా)లో రాష్ట్రస్థాయి మల్టీ స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్ ప్రారంభమైంది. తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇవాళ (ఆదివారం) ఆస్పత్రికి చేరుకుని వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మెడికల్ రోబోటిక్ ఎక్విప్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆయన పరిశీలించారు. వాటి వినియోగంపై నిపుణులను అడిగి తెలుసుకున్నారు.వైద్య రంగంలో రోబోటిక్ సర్జరీ సేవలను మరింత విస్తృతం చేయడం, ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంపై రాజనర్సింహ చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో డీఎంఈ డాక్టర్ వాణి, టిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, డాక్టర్ బీరప్ప, డాక్టర్ విమల థామస్, డాక్టర్ సుధీర్ శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు.

ఆసియా కప్ జూనియర్ హాకీ

: భారత మహిళల హ్యాట్రిక్ విజయం

తెలంగాణ మంజీరా, సెప్టెంబరు13

భారత మహిళల జూనియర్ హాకీ జట్టు అదరగొట్టింది. జూనియర్ ఆసియా కప్‌లో వరుసగా మూడోసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్లో ఆతిథ్య చైనాను 1-0తో ఓడించి టైటిల్‌ను నిలబెట్టుకుంది. సానికా చంద్రకాంత్ మానే 17వ నిమిషంలో చేసిన ఏకైక గోల్ భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించింది. ఈ విజయంతో భారత్ ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్ కప్‌కు కూడా అర్హత సాధించింది.

సానికా గోల్‌తో ఆధిక్యం

భారత్, చైనా మధ్య ఫైనల్ హోరాహోరీగా సాగింది. తొలి క్వార్టర్‌లో ఇరు జట్లూ గోల్ చేయలేకపోయాయి. రెండో క్వార్టర్‌లో 17వ నిమిషంలో సానికా మానే అద్భుతంగా గోల్ చేసి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించింది. ఆ తర్వాత చైనా గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించినా భారత అమ్మాయిలు డిఫెన్స్‌లో ఏమాత్రం తడబడలేదు. మూడో క్వార్టర్‌లోనూ ఆధిక్యాన్ని కాపాడుకున్న భారత్.. చివరి క్వార్టర్‌లోనూ ఆతిథ్య జట్టుకు అవకాశం ఇవ్వలేదు. చివరి విజిల్ వరకు పట్టుదలగా పోరాడి 1-0 విజయాన్ని అందుకుంది.

ప్లేయర్లకు నజరానా

జూనియర్ ఆసియా కప్ టైటిల్‌ను గెలుచుకున్న భారత మహిళల జట్టుకు హాకీ ఇండియా నగదు బహుమతిని ప్రకటించింది. ప్రతి ప్లేయర్‌కు రూ.3 లక్షలు, సహాయక సిబ్బందిలో ఒక్కొక్కరికి రూ.1.5 లక్షలు అందించనున్నట్లు వెల్లడించింది.

మోటాకోండూర్ లో గణేష్ మండపాల నిర్వహకులతో

పోలీసు శాఖ సమన్వయ సమావేశం

యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు13(తెలంగాణ మంజీరా):

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో రెవెన్యూ మరియు విద్యుత్ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు మరియు గణేష్ పండగ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించాము అని మోటకొండూరు ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమానికి డిఎస్పీ శ్రీనివాస్ నాయుడు, సిఐ శంకర్,తహసీల్దార్, విద్యుత్ శాఖ ఏఈ,మండల పరిధిలోని గ్రామాల సర్పంచులు మరియు నిర్వాహకులు హాజరయ్యారు. అధికారులు గణేష్ మండపాల నిర్వాహకులకు తగిన సూచనలు అందించారు.

రైతునెత్తిన... కాంగ్రెస్ సర్కార్ పదును కత్తి..!

కరెంట్ కోతలోద్దు... పాడి పంటలు ముద్దు..!

రైతుల భాదల ఎవరికి పట్టావా..

నిజాంపేటలో రైతులు ధర్నా

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

కరెంటు ఇవ్వక పంటలు ఎండబెడుతున్న కాంగ్రెస్ సర్కార్‌పై రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నిజాంపేటలో రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నిరంతరాయ విద్యుత్ హామీ ఏమైంది? కనీసం 7 గంటల కరెంటు కూడా ఇవ్వలేని దుస్థితి ఎందుకు? అని నిలదీశారు. పంటలు ఎండిపోతుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు ఇస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 12 గంటల్లోనే కొత విధిస్తూ 7 గంటలే ఇస్తున్నారని మండిపడ్డారు. అందులో లో ఓల్టేజ్ సమస్య అంతా ... లో ఓల్టేజ్ సమస్యను తీర్చాలని కోరారు. లేదా నిరంతర కరెంట్ కోతలు లేని కరెంట్ ఇవ్వాలని నిజాంపేట్ మండల కేంద్రాల్లో రైతులు పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కరెంట్ కోతలోద్దు అంటూ నినాదాలు చేశారు. రోజు రోజుకు రైతునెత్తిన కాంగ్రెస్ సర్కార్ పదును కత్తి వేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కరెంట్ బిల్లులు తగ్గించుకోవాలంటే సోలార్ విద్యుత్ వాడటమే ఉత్తమం

సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిద్దాం

భారత్ ఈవీ సోలార్ లిమిటెడ్ బ్రాంచ్ కార్యాలయం ప్రారంభం

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రంలో సంగారెడ్డి పట్టణంలో భారత్ ఈవీ సోలార్ లిమిటెడ్ కంపెనీ బ్రాంచ్ కార్యాలయాన్ని జగ్గారెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో సౌర విద్యుత్ వినియోగం ఎంతో అవసరమని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ ఖర్చులను తగ్గించుకునేందుకు ప్రతి ఒక్కరు సోలార్ విద్యుత్ వ్యవస్థల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ అవసరాల కోసం సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే వారికి సబ్సిడీ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారత్ ఈవీ సోలార్ లిమిటెడ్ ద్వారా గృహ అవసరాలకు అనుగుణంగా ఒక కిలోవాట్ నుంచి పది కిలోవాట్ల వరకు వివిధ సామర్థ్యాలతో సోలార్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు ప్రసాద్, కళ్యాణ్ తెలిపారు. సబ్సిడీకి అర్హత ఉన్న వినియోగదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొన్నారు. పట్టణంలో బ్రాంచ్ కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ప్రజలకు సోలార్ విద్యుత్ వ్యవస్థలపై అవగాహన, సలహాలు మరియు సేవలు అందుబాటులోకి వస్తాయని వారు తెలిపారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్లు, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్,కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే పూజిద్దాం..!

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్

వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీమహేశ్వర శర్మ సిద్ధాంతి మట్టి వినాయక విగ్రహాలను ఆదివారం పంపిణీ చేశారు. సిద్ధాంతి మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా వాసవి మా ఇల్లు వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమని చెప్పారు. 5,250 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలని పూజించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్, ప్రధాన కార్యదర్శి పుల్లూరి ప్రకాష్, ఉపాధ్యక్షులు రాధా కిషన్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, సభ్యులు చందా శ్రీధర్, ప్రదీప్ కుమార్, జూలకంటి రామకృష్ణ, మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు మట్టి వినాయక విగ్రహం అందజేత

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

మట్టి వినాయకుడిని పూజిదామని లఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు బిఆర్ఎస్వీ నాయకుడు అఖిల్ మర్యాదపూర్వకంగా కలిసి మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచిం చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణ హితంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. మట్టి విగ్రహాల వినియోగంతో నీటి కాలుష్యాన్ని నివారించ డంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసద్, అద్నాన్, సబీల్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా ప్రజలకు వినాయక చవితి పండుగ సందర్భంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డిసిసి అద్యక్షులు నిర్మల జగ్గారెడ్డి లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుఖ సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో, పాడి పంటలతో సంవృదీగా వర్షాలు కురువాలని ఆ వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ముందుగా జిల్లా ప్రజలకు, అధికారులకు, అనాధికారులకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డిసిసి అద్యక్షుడు నిర్మల జగ్గారెడ్డి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.

గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

విద్యుత్ పట్ల జాగ్రత్తగా పాటించాలి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు అందరికీ రూరల్ పోలీసు వారు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ మండపాల వద్ద పోలీసు సూచనలు తప్పకుండా పాటించాలని గణేష్ మండపాల వద్ద విద్యుత్ తీగలతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, డీజేలకు అనుమతి లేదని, గణేష్ మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో గణేశుడి పూజలు జరుపుకోవాలనినువ్వు నేను అని తేడా లేకుండా పండగలు జరుపుకోవాలనిగణేష్ మండప నిర్వాకులు పోలీస్ అనుమతి తప్పకుండా ఆన్లైన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలని, లేని పక్షంలో చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపారు.

వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా ప్రజలకు వినాయక చవితి పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షుడు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. సుఖ సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో, పాడి పంటలతో సంవృదీగా వర్షాలు కురువాలని ఆ వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ముందుగా జిల్లా ప్రజలకు, అధికారులకు, అనాధికారులకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



పేదలకు ఒక వరం సీఎంఆర్ ఎఫ్ చెక్కులు

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వారం లాంటిదని, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సిర్గాపూర్ మండలం నల్లవాగు గ్రామానికి చెందిన పారమ్మ రూ. 12వేలు, సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామానికి చెందిన విఠల్ రావుకు లూ. 25వేలు 500లు, కంగ్టి మండలం దేగుల్వాడి గ్రామానికి చెందిన ఉజ్వల విఠల్ రెడ్డికి రూ. 32వేల 500లు, నాగల్ గిద్ద మండల పరిధిలోని ఇరాక్ పల్లి తండాకు చెందిన రాథోడ్ శోబాబాయి రూ. 12వేలు, మున్సిపాలిటీలోని చాంద్ ఖాన్ పల్లికి చెందిన జోగి యాదమ్మకు రూ.13,50లు ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వెంట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విట్టల్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, మాజీ సర్పంచులు రాజు నాయక్, రవీందర్ నాయక్, సురేష్, మాజీ ఉపసర్పంచ్ భూషణం, ఈశ్వర్, సద్దాం, దస్తగిరి, దేవేందర్, శివాజీ పటేల్, రఫీమోద్దిన్, రమేష్, మచ్చేందర్, గోవర్ధన్ రెడ్డి, ప్రశాంత్ సాగర్, చింటూ నరేష్ తదితరులు ఉన్నారు.

వినాయక చవితి పండగ శుభాకాంక్షలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో, పాడి పంటలతో సంవృదీగా వర్షాలు కురువాలని ఆ వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

లంబోదర విఘ్నేశ్వర అసోసియేషన్" ఆధ్వర్యంలో గణేష్ అగమనం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్

జిల్లా కేంద్రం పట్టణంలోని 8వ వార్డు నారాయణ రెడ్డి కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లంబోదర విగ్నేశ్వర అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ అగమనం కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నారాయణ రెడ్డి కాలనీలో లంబోదర విగ్నేశ్వరుడి విగ్రహాన్ని ప్రతిష్టించి, ప్రత్యేక పూజలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. ?విగ్నేశ్వరుడి రాక సందర్భంగా కాలనీలో ప్రత్యేక శోభాయాత్ర, మంగళ వాయిద్యాలు, డప్పు వాయిద్యాల నడుమ స్వామివారిని మండపానికి వేడుకగా తీసుకరానున్నట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో కాలనీ ప్రజలు, భక్తులు మరియు పరిసర ప్రాంతాల వాసులందరూ విశేష సంఖ్యలో పాల్గొని, శ్రీ వరసిద్ధి వినాయకుని కృపాకటాక్షాలు పొందాలని లంబోదర విగ్నేశ్వర అసోసియేషన్ సభ్యులు కోరారు.

వినాయక చవితి శుభాకాంక్షలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణ ప్రజలకు శాలిని అపార్ట్మెంట్ డ్రీమ్స్ సర్వీస్ అధినేత ఆర్ మధు గౌడ్ ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సుఖ సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో, పాడి పంటలతో సంవృదీగా వర్షాలు కురువాలని ఆ వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ వినాయక చవితి పండుగ శు భాకాంక్షలు తెలిపారు.

అనుమతుల ముసుగులో వెంచర్ల అక్రమాలు..!

-నిబంధనలు గాలికి.. వాగులు, కాలువల కబ్జా..!-ఫైనల్ లేఔట్ లేకుండానే ప్లాట్ల విక్రయాలు?

గడువు ముగిసినా పునరనుమతులు లేకుండా నిర్మాణాలు- రైతుల దారులు మూసివేత

-నోటీసులకే పరిమితమైన అధికారులు

కొండాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్

కొండాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల శివారుల్లో ప్రైవేట్ వెంచర్ల ఏర్పాటులో నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రాథమిక లేఔట్ అనుమతులు పొందిన అనంతరం క్షేత్రస్థాయి పర్యవేక్షణ లేకుండా పనులు కొనసాగుతున్నాయని, సహజ నీటి ప్రవాహ మార్గాలు, కాలువలు, వాగులు, రైతుల రాకపోకల దారులు దెబ్బతింటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేయడంతోనే సరిపెడుతున్నారని, అక్రమ నిర్మాణాలపై సమగ్ర చర్యలు కనిపించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.గడువు ముగిసినా పునరనుమతులు లేకుండానే పనులుమునిదేవునిపల్లి , మన్నాన్పల్లి, మహమ్మదాపూర్ రెవెన్యూ పరిధిలోని రిదిరా , అంకుర తదితర వెంచర్లలో అనుమతుల గడువు, పునరనుమతులు, బెటర్మెంట్ చార్జీల చెల్లింపులపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. లేఔట్ అనుమతులు పొందిన తరువాత నిర్దేశిత గడువు ముగిసినా సంబంధిత శాఖల నుంచి పునరనుమతులు పొందకుండా పనులు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లకు సంబంధించిన అనుమతుల గడువు, పునరుద్ధరణ, అభివృద్ధి రుసుముల చెల్లింపులపై అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.వాగులు, నాలాల కబ్జాలతో పర్యావరణానికి ముప్పు వెంచర్ల అభివృద్ధి పేరుతో భూములను చదును చేయడం, పెద్దఎత్తున చెట్లను తొలగించడం, వాగులు, నాలాలు, నీటి ప్రవాహ మార్గాలను పూడ్చివేయడం జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మహమ్మదాపూర్ శివారులోని రిదిరా వెంచర్ మధ్యగా వెళ్లే నక్షా బాటను పూర్తిగా ఆక్రమించి నిర్మాణ పనులు చేపడుతున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. దీనివల్ల గ్రామస్తులు, రైతుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెబుతున్నారు. అనుమతులు లేని రహదారుల నిర్మాణం?కోనాపూర్ శివారు నుంచి అంకుర వెంచర్ వైపు, అసైన్ భూముల నుంచి ప్రధాన రహదారి వరకు అనుమతులు లేకుండానే రహదారులు ఏర్పాటు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ రహదారులకు సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానం, అప్పటి తహసీల్దార్ ఎన్ఓసీ జారీపై అనుమానం . ప్రైవేట్ వెంచర్లకు ప్రభుత్వ భూములు, రహదారులు, ఇతర ప్రజా వినియోగ మార్గాలను అనుసంధానం చేసే విషయంలో నిబంధనలు పాటించారా లేదా అనే అంశంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ రోడ్ల ధ్వంసం.. రైతుల దారులకు అడ్డంకులుతమ్మలిబాయి తండా నుంచి బ్రహ్మంగారి తండాకు ప్రభుత్వం నిధులతో నిర్మించిన సీసీ రోడ్డుపై వెంచర్ పనుల కోసం భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో రోడ్డు దెబ్బతింటోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మాచేపల్లి, మునిదేవునిపల్లి , మన్నాన్పల్లి తదితర ప్రాంతాల్లో వెంచర్ల చుట్టూ ప్రహరీ గోడలు, ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేయడంతో వ్యవసాయ భూములకు వెళ్లే రైతుల సంప్రదాయ దారులు మూసుకుపోతున్నాయని చెబుతున్నారు.పంచాయతీకి పనికిరాని భూములేనా?లేఔట్ నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీకి కేటాయించాల్సిన భూముల్లో ఉపయోగకరమైన ప్రాంతాలను కాకుండా పనికిరాని, అభివృద్ధికి అనువుకాని భూములను మాత్రమే వదిలేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. పంచాయతీకి కేటాయించిన భూముల స్థితి, ప్రభుత్వ రికార్డులు, లేఔట్ అనుమతుల వివరాలను అధికారులు బహిరంగపరచాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా వెంచర్లకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ, అసైన్‌మెంట్ భూముల నుంచి రాత్రివేళల్లో మట్టి తరలింపులు జరుగుతున్నాయనే ఆరోపణలపైనా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.నోటీసులకే పరిమితమైన అధికారుల చర్యలు?వెంచర్ల అక్రమాలపై పలు మార్లు వార్తా కథనాలు వెలువడినప్పటికీ, ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు నోటీసులు జారీ చేయడంతోనే సరిపెడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా పంచాయతీ అధికారులు, సంబంధిత రెవెన్యూ, ప్రణాళిక శాఖల వరకు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కోరుతున్నారు.సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్కొండాపూర్ మండల పరిధిలోని అన్ని ప్రైవేట్ వెంచర్లపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి వెంచర్‌కు మంజూరైన అనుమతులు, వాటి గడువు, పునరనుమతులు, బెటర్మెంట్ చార్జీల చెల్లింపులు, ఫైనల్ లేఔట్ ఆమోదం, ప్రభుత్వ భూములు, వాగులు, కాలువలు, రైతుల దారుల స్థితిగతులను పరిశీలించాలని కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపట్టినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని ప్రజా ఆస్తులు, సహజ నీటి వనరులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

విలువలు బతికితేనే బంధాలు బలపడతాయి

- **ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు పొన్నం కుటుంబం ఆదర్శం**
- **వ్యవసాయం, రైతుకు విలువ ఇవ్వడంలో పొన్నం సత్తయ్య స్ఫూర్తిదాయకం**
- **కొత్త తరానికి కుటుంబ విలువలు అందించాలి: శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

రవీంద్ర భారతి, తెలంగాణ మంజీరా, సెప్టెంబర్

ఆస్తులు తరాలకు అందుతాయి.. కానీ విలువలు తరాలను కలుపుతాయి. కుటుంబ బంధాలు క్రమంగా బలహీనపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రేమ, ఆప్యాయత, పరస్పర సహకారంతో ముగ్గురు అన్నదమ్ములు ఐక్యంగా కొనసాగుతున్న పొన్నం కుటుంబం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు వక్తలు కొనియాడారు. వ్యవసాయం, రైతు సంక్షేమం, మానవ సంబంధాలు, కుటుంబ విలువలకు జీవితాంతం ప్రాధాన్యత ఇచ్చిన పొన్నం సత్తయ్య గౌడ్ ఆశయాలను ఆయన కుటుంబ సభ్యులు కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. పొన్నం సత్తయ్య గౌడ్ 16వ వర్ధంతి సందర్భంగా సందర్భంగా ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జీవన సాఫల్య పురస్కారాల కార్యక్రమం విలువలకు వేదికగా మారింది.

వ్యవసాయమే గ్రామీణ జీవనానికి ఆధారం

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ సమాజంలో వ్యవసాయానికి, రైతుకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. వ్యవసాయానికి విలువనిస్తూ రైతు జీవితాన్ని గౌరవించిన వ్యక్తిగా పొన్నం సత్తయ్య నిలిచారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు బలంగా ఉండేవని, కుటుంబంలో ఎవరికైనా కష్టం వస్తే మరొకరు అండగా నిలిచేవారని గుర్తుచేశారు. పెద్దలు తమ అనుభవాలను చిన్నవారికి పంచుకోవడం, చిన్నవారు తమ సమస్యలను పెద్దలతో చెప్పుకోవడం ఉమ్మడి కుటుంబ వ్యవస్థ గొప్పతనమన్నారు.

బంధాలు బలహీనమైతే.. సమాజంపైనా ప్రభావం

ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోతుండటంతో కుటుంబ బంధాలు బలహీనపడుతున్నాయని, దాని ప్రభావం సమాజంపైనా పడుతోందన్నారు. ఒంటరితనం, అసంతృప్తి, కుటుంబ సమస్యలు పెరుగుతున్న పరిస్థితుల్లో మానవ సంబంధాలు, కుటుంబ విలువలను కొత్త తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. పొన్నం సత్తయ్య జీవితం కుటుంబ విలువలు, మానవత్వం, వ్యవసాయం పట్ల నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు.

పొన్నం కుటుంబం.. విలువలకు ప్రతిరూపం

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పొన్నం కుటుంబంతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎప్పుడూ ప్రేమ, ఆప్యాయతలతో అందరినీ పలకరిస్తూ ఉంటారని, కాంగ్రెస్‌లోని ప్రతి కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులను సోదరభావంతో కలుపుకుపోయే నాయకుడిగా ఉన్నారని చెప్పారు. పొన్నం సత్తయ్య చూపిన మార్గం, కుటుంబ విలువలు నేటికీ కుటుంబంలో కొనసాగుతున్నాయని, ముగ్గురు అన్నదమ్ములు ఐక్యంగా, ప్రేమగా ఉండటం ఎంతో సంతోషాన్ని కలిగించే విషయమన్నారు. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు, పరస్పర సహకారం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని, తండ్రి ఆశయాలను కుటుంబ సభ్యులు ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలతో పాటు పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్య, శిక్షణ, అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఉన్నత చదువులు, విదేశీ విద్యకు పేద, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలకు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. పేదలు, బలహీన వర్గాల కోసం చేస్తున్న సేవల వల్ల ప్రభాకర్‌కు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని, ప్రజల పట్ల ఉన్న ప్రేమ, సేవాభావమే అందుకు కారణమన్నారు.

'జై తెలంగాణ' నినాదం నుంచి మంత్రి స్థాయికి

మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. యువజన కాంగ్రెస్‌లో పోరాట స్ఫూర్తిని నింపి, ఎక్కడ ఉద్యమం జరిగినా ముందుండేవారని తెలిపారు. పార్లమెంట్‌లోనూ బలంగా 'జై తెలంగాణ' నినాదాన్ని వినిపించారని అన్నారు. ఆ పోరాట స్ఫూర్తి, ప్రజల పట్ల నిబద్ధతలో పొన్నం సత్తయ్య విలువల ప్రభావం కనిపిస్తోందన్నారు.

రైతు గౌరవమే నాకు దక్కిన గౌరవం

వ్యవసాయ పురస్కార గ్రహీత, వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి మాట్లాడుతూ తనకు దక్కిన పురస్కారం వ్యక్తిగత గౌరవం కాదని, తెలంగాణ రైతులకు దక్కిన గౌరవమన్నారు. తాను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చానని, చిన్ననాటి నుంచే వ్యవసాయంతో అనుబంధం ఉందన్నారు. రైతుల అప్పులు, ప్రకృతి వైపరీత్యాలు, కౌలు రైతులు, చిన్న రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రస్తావించారు. రైతులు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందని, రైతు సంఘాలు, ఎఫ్‌పీవోల ద్వారా తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు.

ఐదో ఏడాది నుంచి వ్యవసాయానికీ పురస్కారం

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తండ్రి పొన్నం సత్తయ్య జ్ఞాపకార్థం ప్రతి ఏడాది వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వారిని గుర్తించి సత్కరిస్తున్నామని తెలిపారు. గత ఏడాది వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనతో ఈ ఏడాది నుంచి వ్యవసాయ రంగాన్ని కూడా పురస్కారాల్లో చేర్చామని చెప్పారు. వ్యవసాయ రంగంలో రైతుల సమస్యల కోసం, వ్యవసాయ అభివృద్ధి కోసం పోరాడుతున్న ఎం. కోదండరెడ్డిని ఎంపిక చేసినట్లు తెలిపారు. సాహిత్య రంగంలో వెలిచాల కొండల్‌రావు, జానపద కళారంగంలో గొట్టె కనకవ్వలను సత్కరించారు. ఒక్కొక్కరికి జ్ఞాపికతో పాటు రూ.50 వేల నగదు పురస్కారాన్ని అందించారు.

తల్లిదండ్రులు ఇచ్చేది ఆస్తి కాదు.. విలువలు

తల్లిదండ్రులు పెద్దగా చదువుకోకపోయినా తమకు విద్య, క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పించారని పొన్నం ప్రభాకర్ అన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన తమకు వ్యవసాయం విలువ, రైతు కష్టం తెలుసునని పేర్కొన్నారు. తండ్రి పేరుతో కార్యక్రమాన్ని కొనసాగించడం ద్వారా ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్నదే తమ ఉద్దేశమన్నారు.

తండ్రి కష్టం.. పిల్లల విజయాలుగా

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పొన్నం సత్తయ్య తన జీవితాన్ని వ్యవసాయంతో పాటు పిల్లల భవిష్యత్తు కోసం అంకితం చేశారని అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వ్యవసాయ పనులు చేస్తూనే పిల్లలను ఉన్నతంగా చదివించాలనే దూరదృష్టితో వ్యవహరించారని తెలిపారు. ఆయన ముగ్గురు కుమారులు వివిధ రంగాల్లో రాణించడం తండ్రి కష్టం, విలువలకు ప్రతిఫలమన్నారు.

ఆస్తులకంటే విలువలే గొప్ప వారసత్వం

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే గొప్ప వారసత్వం ఆస్తులు కాదని, మంచి ఆలోచనలు, ధైర్యం, విలువలు, కష్టాలను ఎదుర్కొనే శక్తి అని అన్నారు. కుటుంబం ఇచ్చే మానసిక బలం కష్టకాలంలో ఎంతో అవసరమని చెప్పారు. కుటుంబాల్లో ప్రేమ, గౌరవం, సహకారం పెరిగితే సమాజంలోనూ శాంతి, సామరస్యం పెరుగుతాయని అన్నారు.

ప్రతిభకు గుర్తింపు.. సమాజానికి స్ఫూర్తి

ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులతో పాటు సంస్కారం, సంప్రదాయం, సానుభూతి, మానవత్వాన్ని అందిస్తారని అన్నారు. ప్రస్తుతం మానవ సంబంధాలు బలహీనపడుతున్నాయని, కుటుంబ కలహాలు, హింస పెరుగుతున్న పరిస్థితుల్లో తల్లిదండ్రుల పట్ల ప్రేమ, గౌరవం, బాధ్యత మరింత అవసరమని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ పొన్నం సత్తయ్య మానవ విలువలు, మానవ సంబంధాలు, కుటుంబ విలువలకు ప్రతీక అని అన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను తరతరాలకు అందించాలనే ఉద్దేశంతో పురస్కారాలను కొనసాగిస్తున్నామని తెలిపారు.సాహిత్య పురస్కార గ్రహీత వెలిచాల కొండల్‌రావు మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యం, అభిప్రాయాలు, ఆలోచనలకు ప్రజాస్వామ్యంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. భిన్నమైన భావాలు, సిద్ధాంతాలకు చెందిన వ్యక్తులు ఒకే వేదికపై కలవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు.

విలువలకు వేదికగా.. సేవలకు గుర్తింపుగా

పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారాలు--2026లో వ్యవసాయ రంగానికి ఎం. కోదండరెడ్డి, సాహిత్య రంగానికి వెలిచాల కొండల్‌రావు, జానపద కళారంగానికి గొట్టె కనకవ్వలను ఎంపిక చేశారు. ఒక్కొక్కరికి జ్ఞాపికతో పాటు రూ.50 వేల నగదు పురస్కారం అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, నవీన్ యాదవ్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ప్రొఫెసర్ హరగోపాల్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్,వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమాయాదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు, పొన్నం కుటుంబ సభ్యులు, అభిమానులు, సాహిత్య, కళా, వ్యవసాయ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.